క్లుప్తంగా

పుస్తకాలు పంపిణీ



హెచ్‌ఎంలకు పుస్తకాలు అందిస్తున్న దృశ్యం

మానకొండూర్: విద్యార్థులకు అందించే పాఠ్య పుస్తకాలను ఎంఈవో మధుసూదనా చారి, హెచ్‌ఎం జ్యోతి మండల వనరులకేంద్రంలో పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. ఈనెల 20న విద్యార్థులకు పుస్తకాలు, దుస్తులు అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పోరెడ్డి దామోదర్‌రెడ్డి, సీఆర్పీలు శ్రీనివాస్, స్వరూప, తిరుపతి, మహేందర్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం స్పందించాలి

చొప్పదండి: పట్టణంలో మత్తుపదార్థాల వినియోగం ఎక్కువైందని ఆరోపణలు వస్తున్న దృష్ట్యా ప్రభుత్వం స్పందించాలని, అధికారుల్లో చలనం రావాలని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ముద్దం తిరుపతిగౌడ్ విమర్శించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. మత్తు పదార్థాల వినియోగం పెరుగుతున్న ఎక్సైజ్‌శాఖ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. చొప్పదండి మండల పరిధిలోని గ్రామాల్లో విచ్చలవిడిగా గంజాయి అమ్మకాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఎద్దేవాచేశారు. తల్లిదండ్రులు విద్యార్థుల కదలికలపై దృష్టిసారించాలని, భవిష్యత్ దృష్ట్యా విద్యార్థులను తీర్చిదిద్దాలని సూచించారు.

మోడల్‌స్కూల్‌కు బస్సు ప్రారంభం

గంగాధర: మండలంలోని నారాయణపూర్ నుంచి మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌కు విద్యార్థులను తీసుకెళ్లడానికి ఆర్టీసీ బస్సును బుధవారం సర్పంచ్ నజీర్‌హుస్సేన్ ప్రారంభించారు. బస్సు సౌకర్యం లేక 40 మంది విద్యార్థులు ఐదు కిలోమీటర్లు నడిచి వెళ్తున్నారని బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ ఆర్టీసీ అధికారులకు వినతిపత్రం అందించారు. స్పందించిన అధికారులు బస్సుసౌకర్యం కల్పించారు. మొదటి రోజు గ్రామానికి వచ్చిన బస్సుడ్రైవర్, కండక్టర్‌ను సన్మానించారు.

సామూహిక అక్షరాభ్యాసం



అక్షరాభ్యాసం చేయిస్తున్న టీచర్లు

హుజూరాబాద్: పట్టణంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం హెచ్‌ఎం రాధిక అధ్యక్షతన సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం కమిటీ చైర్‌పర్సన్ సొల్లు అనిత హాజరయ్యారు. సరస్వతీ పూజానంతరం కొత్తగా పాఠశాలలో చేరిన ఆరుగురు చిన్నారులకు ఆహ్వానం పలికి అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో టీచర్‌లు ఎలిగేటి సుమతి, ఇర్రి శ్రీనివాస్‌రెడ్డి, జయశ్రీ, రవికుమార్, నీలం సంపత్‌కుమార్, పాఠశాల సిబ్బంది కుడికాల రమ, తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.


విధుల్లో చేరిన తిమ్మాపూర్ సీఐ



సీఐకి శుభాకాంక్షలు ఎస్సై ప్రమోద్ రెడ్డి

తిమ్మాపూర్: తిమ్మాపూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇంద్రసేనారెడ్డి బాధ్యతలు స్వీకరించారు. నిన్నటి వరకు ఇక్కడ సీఐగా పనిచేసిన పర్ష రమేశ్‌ను కరీంనగర్ ట్రాఫిక్ సీఐగా బదిలీచేశారు. ఆయన స్థానంలో ఇంద్రసేనారెడ్డిని నియమిస్తూ మల్టీజోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. ఈమేరకు ఆయన బుధవారం తిమ్మాపూర్ సీఐ కార్యాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కరీంనగర్ కమిషనరేట్‌కు వెళ్లి సీపీ సుబ్బారాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. సీఐకి ఎల్ఎండీ, చిగురుమామిడి, గన్నేరువరం ఎస్సైలు శీలం ప్రమోద్ రెడ్డి,రాజేశ్,సురేందర్ శుభాకాంక్షలు తెలిపారు.

బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నాగేశ్వర్ రెడ్డి



తిమ్మాపూర్: బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా మండలంలోని మహాత్మానగర్‌కు చెందిన ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్భంగా నాగేశ్వర్ రెడ్డి నియామకంపై నాయకులు, అభిమానులు హర్ష వ్యక్తం చేస్తున్నారు. నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్, జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. 25 ఏళ్లుగా పార్టీ ఆధ్వర్యంలో ప్రజలకు సేవలందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అధికారంలోకి వచ్చేందుకు కృషి చేస్తానని తెలిపారు.

తారు రోడ్డు పూర్తయ్యేదెప్పడో?



గంగాధర: ఈ ఫొటోలో కనిపిస్తున్న వ్యక్తి పేరు బూర్గుల లింగం. ఊరు హిమ్మత్‌నగర్ గ్రామం. నాలుగు రోజుల క్రితం గ్రామం నుంచి వెదిర గ్రామానికి కంకర రోడ్డుపై సైకిల్‌పై వెళ్తుండగా అదుపు తప్పి కింద పడ్డాడు. దీంతో తలకు గాయమై, చేయి విరిగింది. హిమ్మత్‌నగర్–వెదిర రోడ్డు నిర్మాణం అసంపూర్తిగా ఉండడంతో ఇలాంటి ఘటనలు తరుచూ చోటుచేసుకుంటున్నాయి. రోడ్డు పనులు పూర్తిచేయించడంలో అధికారులు శ్రద్ధవహించడం లేదనే విమర్శలున్నాయి.

- తేలుతున్న కంకర
- తరుచూ ప్రమాదాలు
- వాహనదారుల తంటాలు



కంకర తేలిన రోడ్డు

నడిచేందుకు తంటాలు



కంకర తేలిన హిమ్మత్‌నగర్ రోడ్డుపై నడిచేందుకు తంటాలు పడుతున్నాం. ప్రతీరోజు ఈ రోడ్డువెంట పంట పొలాలకు వెళ్తుంటాం. చిన్న,చిన్న కంకర రాళ్లు రోడ్డుపై తేలడంతో నడుస్తుంటే కాళ్లకు ఒత్తుకుపోయి, నొప్పులు పుడుతున్నాయి.

– వంచ శ్రీనివాస్‌రెడ్డి, రైతు, వెదిర

రెండుసార్లు సైకిల్‌పై నుంచి పడ్డా



వెదిర శివారు నుంచి హిమ్మత్‌నగర్ వరకు రోడ్డుపై మొత్తం కంకర తేలింది. సైకిల్‌పై వెదిరకు వెళ్తుంటే రెండుసార్లు కిందపడి మోకాళ్లు కొట్టుకుపోయాయి. ఈ రోడ్డుపొంట వెళ్లాలంటేనే భయంగా ఉంది.

– రాజు, హిమ్మత్‌నగర్

తారు రోడ్డుకు నిధులు మంజూరై పనులు ప్రారంభించి రెండేళ్లు గడుస్తున్నా పనుల్లో జాప్యంతో రోడ్డుపై కంకర తేలి వాహనదారులు, పంటపొలాలకు వెళ్లే రైతులు పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని కురిక్యాల–గర్శకుర్తి ప్రధాన రహదారిలో ఉప్పరమల్యాల శివారు నుంచి హిమ్మత్‌నగర్, రామడుగు మండలంలోని వెదిర నుంచి కరీంనగర్–జగిత్యాల ప్రధాన రహదారి వరకు 6.65 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకంలో రూ.3.70 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఈ రోడ్డు పనులకు 2021లో టెండర్లు పిలవగా పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ రెండేళ్లు గడుస్తున్నా పూర్తిచేయడం లేదు. రామడుగు మండలంలోని వెదిర, గంగాధర మండలంలోని హిమ్మత్‌నగర్ గ్రామాల పరిధిలో సీసీరోడ్లు, మురుగుకాలువ పనులు పూర్తిచేశాడు. మిగిలిన రోడ్డుపై తారువేసేందుకు దొడ్డు, సన్న కంకర పోసి రోలింగ్ చేసి వదిలేశాడు. దీంతో ఏడాదిగా కంకర రోడ్డుపై వాహనాల రాకపోకలు సాగిస్తుండడంతో కంకర తేలిప్రయాణం ప్రమాదకరంగా మారింది. ఈక్రమంలో కంకర రోడ్డుపై తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. మూడు కార్లు అదుపుతప్పి బోల్తా కొట్టిన ఘటనలు ఉన్నాయి. రోడ్డుపై తేలిన కంకరను తప్పించే క్రమంలో వాహనదారులకు ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ రోడ్డువెంట పంట పొలాలకు వెళ్లే రైతులు కంకర రోడ్డుపై నడిచేందుకు తంటాలు పడుతున్నారు. నడుచుకుంటు వెళ్తున్న సమయంలో పక్క నుంచి వాహనాలు వెళ్తుంటే రాళ్లు వచ్చి తాకుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తారు రోడ్డు పనులు ప్రారంభించి పూర్తిచేయాలని వెదిర, హిమ్మత్‌నగర్, రంగరావుపల్లి గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: ప్రజారోగ్యమే ధ్యేయంగా వైద్యసేవలను ప్రజలకు అందించేందుకు రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బూర్గుపల్లిలో రూ.20 లక్షల వ్యయంతో నిర్మించిన పల్లె దవాఖాన భవనాన్ని బుధవారం ప్రారంభించారు. మండలకేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు, పల్లె దవాఖానాలు ఏర్పాటు చేస్తూ వైద్యాధికారులను నియమిస్తున్నట్లు తెలిపారు. ప్రతీ గ్రామంలో ఉచిత నేత్రవైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఉచితంగా కంటిఅద్దాలు, అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయిస్తున్నామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచు సాగి రమ్య, ఎంపీటీసీ లక్ష్మి నాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘానికి రూ. 4 లక్షల నిధులు...

చొప్పదండి: మండలంలోని వెదురుగట్ట గ్రామంలో పద్మశాలి సంఘం భవనం పనులు పూర్తిచేయడానికి రూ. 4లక్షల నిధుల ప్రొసీడింగ్ కాపీని ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పద్మశాలి సంఘం నాయకులకు అందించారు. కార్యక్రమంలో గుడిపాటి సుదర్శన్ రెడ్డి, పొరండ్ల శ్రీనివాస్, సిరిపురం కమలాకర్, గుల్లపెల్లి రమేశ్, గుల్లపెల్లి రాజశేఖర్, అనుమాండ్ల వినోద్, తదితరులు పాల్గొన్నారు.



పల్లె దవాఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

వ్యక్తిత్వ వికాసం శిక్షణలో ఉత్తమ ప్రతిభ

చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్‌కు చెందిన నారగోని శ్రీనివాస్ ఇంపాక్ట్ ఫౌండేషన ఆధ్వర్యంలో వ్యక్తిత్వ వికాసంపై 34 రోజులు శిక్షణ పొందారు. బుధవారం శిక్షణ ముగిపు సందర్భంగా ప్రతిభ కనబర్చిన శ్రీనివాస్‌కు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంస పత్రం అందించారు. ఈ శిక్షణ హైదరాబాద్‌లోని మినర్వా గ్రాండ్ హోటల్‌లో నిర్వహించినట్లు శిక్షకుడు శ్రీనివాస్ తెలిపారు. తాను పొందిన శిక్షణతో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై శిక్షణ అందించి వారిలోని నైపుణ్యం వెలికి తీస్తానని తెలిపారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఫౌండేషన్ కోర్‌కమిటీ సభ్యుడు డాక్టర్ ఆదినారాయణరెడ్డి, ట్రెనింగ్ ఇన్‌చార్జీలు రాజేశ్వరీ, రాములు, కో ఆర్డినేటర్స్ కిషోర్‌రెడ్డి, భాస్కర్‌రావ్, తదితరులున్నారు.



శ్రీనివాస్‌కు ప్రశంస పత్రం అందిస్తున్న సభ్యులు

ఘనంగా బొడ్రాయి వేడుకలు

చిగురుమామిడి: మండలంలోని గాగిరెడ్డిపల్లిలో శ్రీ లక్ష్మీ, భూలక్ష్మీ (బొడ్రాయి) విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం గ్రామం నడిబొడ్డున దేవతా విగ్రహాలను అర్చకులు గుజ్జరాజన్నశర్మ, కిరణ్‌శర్మ విగ్రహాలను ప్రతిష్ఠించారు. వారం రోజులుగా గ్రామంలో పోచమ్మ బోనాలు, కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశం, ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్‌రెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ మంద శ్రీనివాస్, జీపీ వార్డు సభ్యులు, పార్టీలకతీతంగా పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు.



వేడుకలో పాల్గొన్న సర్పంచ్ వెంకటేశం

చిన్నారి దత్తత

చొప్పదండి: పట్టణానికి చెందిన వేదాంత్ నాలగేళ్ల చిన్నారి తండ్రిని కోల్పోవడంతో కుటుంబానికి పెద్ద దిక్కు లేక చదువుకు దూరమయ్యాడు. దీంతో చొప్పదండిలోని విద్యాఫౌండేషన్ సభ్యులు బుధవారం వేదాంత్‌ను దత్తత తీసుకున్నారు. చిన్నారి చదువు పూర్తయ్యే వరకు ఫౌండేషన్ పూర్తి బాధ్యత వహిస్తుందని భవిష్యత్తులో ఎలాంటి విద్యావకాశాలను కల్పించడానికైనా ఫౌండేషన్ సిద్ధంగా ఉందని చైర్మన్ పచ్చునూరి తిరుపతి తెలిపారు. తండ్రిని కోల్పోయిన చిన్నారి కుటుంబానికి భారం కాకూడదని, చదువుకు దూరం కావొద్దని దత్తత తీసుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చిన్నారికి సభ్యులు భరోసా కల్పించారు.



వేదాంత్‌తో ఫౌండేషన్ సభ్యులు

మంత్రి గంగులకు సన్మానం

హుజూరాబాద్: రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌ను, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని బుధవారం హుజూరాబాద్‌లోని వారి నివాసంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు గందె రాధిక–శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు. ఇటీవల మున్సిపల్ చైర్‌పర్సన్ దంపతులు నూతన గృహప్రవేశం కాగా, మంత్రి గంగుల కమలాకర్, విప్ పాడి కౌశిక్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వంగా చైర్‌పర్సన్ ఇంటికి వెళ్లగా వారిని ఘనంగా సన్మానించారు.



చైర్మన్ దంపతులతో గంగుల, పాడి కౌశిక్‌రెడ్డి

సమస్యల పరిష్కారమే 'తొలిపొద్దు' లక్ష్యం

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

తిమ్మాపూర్: నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాల్లో సమస్యలు పరిష్కరించాలన్న సంకల్పంతోనే 'తొలిపొద్దు' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండలం పోరండ్ల, పోలంపల్లి గ్రామాల్లో బుధవారం ఉదయం పర్యటించారు. ఆయా గ్రామాల్లోని ప్రజలను కలిసి సమస్యలు పరిష్కరిస్తూ, సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. అనంతరం ఇటీవల అకాలమరణం చెందిన బాధిత కుటుంబాలను పరామర్శిస్తూ పర్యటన కొనసాగించారు. సమస్యలుంటే తనదృష్టికి తీసుకురావాలని సూచించారు. మండల అధ్యక్షుడు రావుల రమేశ్, సర్పంచ్ రెడ్డిత్రివేణి, బొజ్జ తిరుపతి నాయకులు కిన్నెర సతీశ్, కృష్ణ, తిరుపతిరెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు

వైద్యుల సేవలు వెలకట్టలేనివి

మానకొండూర్: వైద్యుల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మానకొండూరులోని కేవీఎస్ఆర్ ఫంక్షన్‌హాల్లో వైద్యఆరోగ్యశాఖ దినోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బంది ఉచిత వైద్యశిబిరం, కంటివెలుగు, న్యూట్రీషియన్‌ఫుడ్, ఎయిడ్స్ పై అవగాహన స్టాల్స్ ఏర్పాటుచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రప్రభుత్వం ప్రభుత్వాస్పత్రులను తీర్చిదిద్దడంతో పాటు బస్తీ, పల్లె దవాఖానాలను ఏర్పాటు చేసిందని, మాతశిశు కేంద్రాల ఏర్పాటుతో ప్రజలకు ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగిందన్నారు.ఆశలకు డబుల్ బెడ్రూం ఇళ్లు కేటాయిస్తామని హామీఇచ్చారు. సుడా చైర్మన్ జీవీ.రామకృష్ణారావు మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను అమలుచేసే బాధ్యత వైద్యసిబ్బందికి ఉందన్నారు. జెడ్పీ సీఈవో ప్రియాంక కర్ణన్ మాట్లాడుతూ 2014 నుంచి శిశు మరణాల సంఖ్య తగ్గిందని ఇందుకు ఆశా కార్యకర్తలు, వైద్యసిబ్బంది పనితీరే నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా వైద్యసిబ్బందిని, అధికారులకు ఎమ్మెల్యే ప్రశంస, సేవా పత్రాలు అందించి అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అదనపు అధికారి సుజాత, వైద్యాధికారులు బియబాని, కిరణ్, ప్రణవ్, వేణుగోపాల్, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

శంకరపట్నం: మండలంలోని ధర్మారం గ్రామంలో బుధవారం గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ చుక్కల రవి, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, మత్స్యగిరీంద్రస్వామి ఆలయచైర్మన్ మలహాల్‌రావు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్, వెంకటరమణారెడ్డి, మాజీ వైస్ఎంపీపీ ఎల్లారెడ్డి, రవీందర్‌రెడ్డి , గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



ఫార్మాసిస్టు మురళీధర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

ఉత్తమ సేవలకు పురస్కారం

మానకొండూర్‌రూరల్: మండలంలోని ముంజంపల్లి ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం వైద్యారోగ్యశాఖ దినోత్సవం నిర్వహించారు. నియోజకవర్గం వైద్యసేవలో ఉత్తమ సేవలందించినందుకు మండలకేంద్రంలోని వైద్యాధికారి కిరణ్, ఊటూర్‌కు చెందిన ఏఎన్ఎం పుష్పలత, ఫార్మాసిస్టు మురళీధర్, తిమ్మాపూర్ స్టాఫ్‌నర్స్ అరుణ, శంకరపట్నం ఆశాకార్యకర్త లావణ్య, ఆరోగ్యమిత్ర కె.శ్రావణ్ సేవాపురస్కారానికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, జెడ్పీసీఈవో ప్రియాంక కర్ణన్, అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌వో సుజాత ప్రశంసపత్రాలు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ సులోచన, సుడా చైర్మన్ జీవీఆర్, వివిధ మండలాల వైద్యాధికారులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు..

పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలి

హుజూరాబాద్: బీజేపీ కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతానికి కష్టపడి పని చేయాలని కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు పిలుపునిచ్చారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజూరాబాద్ నియోజకవర్గ బీజేపీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. పార్టీ సిద్ధాంతం కోసం పనిచేసిన నాయకులు, కార్యకర్తలు బీజేపీలోనే ఉన్నారని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం సుపరి పాలనను, అభివృద్ధిని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్‌రావు, జిల్లా కార్యదర్శి బింగి కరుణాకర్, అధికార ప్రతినిధి మాసాడి ముత్యంరావు, చెల్పూర్ సర్పంచ్ నేరెల్ల మహేందర్, పొనగంటి శంకరయ్య, మెరుగు రాజిరెడ్డి, నరెడ్ల రాజపాపిరెడ్డి, రావుల రమణారెడ్డి, హుజూరాబాద్, జమ్మికుంట అధ్యక్షులు గంగిశెట్టి రాజు, జీడి మల్లేష్, సంపత్‌రావు, రామిడి ఆదిరెడ్డి, సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, నర్ర శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రవీణ్‌రావు

అర్చకుడి సస్పెన్షన్

మానకొండూర్: మండలంలోని గట్టు దుద్దెనపల్లి శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో అర్చకుడిగా పనిచేస్తున్న బి.బసవయ్యను సస్పెండ్ చేస్తూ ఆలయ ఈవో అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. విధుల్లో అలసత్వం, గర్భాలయంలో సెల్‌ఫోన్ మాట్లాడడం, పలుమార్లు నోటీసులు జారీ చేసినా సరైన వివరణ ఇవ్వకపోవడం, భక్తుల నుంచి దక్షణ డిమాండ్ చేయడం, భక్తుల నుంచి పలు ఫిర్యాదులు రావడంతో దేవాదాయ చట్టం 30/87 సెక్షన్ 3 ప్రకారం సస్పెండ్ చేసినట్లు ఈవో పేర్కొన్నారు.

18న ఆన్‌లైన్ క్విజ్

తిమ్మాపూర్: రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ ఈ నెల 18న నిర్వహించనున్నట్లు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చేన్నెబొయిన రవి, జిల్లా అధికార ప్రతినిధి గవ్వ రాజేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం వారు మాట్లాడుతూ, క్విజ్‌పోటీలో పాల్గొనే యువతీ యువకులు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. 16 నుంచి 35 ఏళ్ల యువతీ, యువకులు అర్హులని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మండల కోఆర్డినేటర్ మొహమ్మద్ సమద్, యువజన కాంగ్రెస్ నాయకులు మహ్మద్ ఆశిక్ పాషా, సానగొండ సంపత్, మహేష్, సంపత్, నవీన్ పాల్గొన్నారు.

అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

గన్నేరువరం: రానున్న ఐదు నెలల పాటు నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, కాంగ్రెస్ అధికారంలోకి రాబోతుందని డీసీసీ అధ్యక్షుడు, మానకొండూరు నియోజకవర్గ ఇన్‌చార్జి కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలకేంద్రంలో పార్టీ కార్యాలయాన్ని మండల అధ్యక్షుడు మూసుకు ఉపేందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి మరింత కృషిచేయాలని, కష్టకాలంలో పార్టీకి అండగా ఉంటున్నవారిని కాపాడుకునే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. రెట్టింపు ఉత్సాహంతో ముందుకు సాగుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్కూరి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్, మాతంగి అనిల్, నాయకులు గుర్రం వాసుగౌడ్, బుర్ర అంజయ్యగౌడ్, మల్లయ్యగౌడ్, కొలుపుల రవీందర్, వంశీకృష్ణారెడ్డి, దేశరాజు అనిల్ పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

గన్నేరువరం మండలంలోని మాదాపూర్‌కు చెందిన ఓ నిరుపేద కుటుంబానికి యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్మించిన ఇంటిని బుధవారం కవ్వంపల్లి ప్రారంభించారు. గడపగడపకు కవ్వంపల్లి కార్యక్రమం నిర్వహిస్తుండగా తల్లిదండ్రులను కోల్పోయి పూరిగుడిసెలో నివసిస్తున్న అజయ్, అతని సోదరి సంధ్య యువజన సంఘాల సభ్యులు గుర్తించి వారికోసం ఓ ఇంటిని నిర్మించి అందించారు. ఇంటి నిర్మాణానికి సహకరించిన యువజన సంఘాల అధ్యక్షుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, మార్గం మల్లేశం, ముసుగు ఉపేందర్‌రెడ్డి, తిప్పర్తి పరిపూర్ణ చారి, మధుకర్ రెడ్డిని కవ్వంపల్లి శాలువాలతో సన్మానించి అభినందించారు.



నాయకులు, కార్యకర్తలతో సత్యనారాయణ

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

శంకరపట్నం: మండలంలోని తాడికల్ గ్రామంలో బుధవారం మోటార్‌సైకిల్‌ను కారు ఢీకొనడంతో సెక్యూరిటీగార్డుకు తీవ్రగాయాలు అయ్యాయి. గ్రామస్తుల వివరాలు.. తాడికల్‌కు చెందిన హబీబ్ స్థానిక హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో సెక్యూరిటీగార్డుగా పని చేస్తున్నాడు. హబీబ్ మోటార్ సైకిల్‌పై వెళ్తుండగా, హుజురాబాద్ నుంచి కరీంనగర్ వైపు వస్తున్న కారు ఢీకొనడంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈఎమ్‌టీ సురేశ్ ప్రథమ చికిత్స చేసి 108 వాహనంలో కరీంనగర్ ఆస్పత్రికి తరలించారు. మోటార్‌సైకిల్‌ను ఢీకొన్న డ్రైవర్ కారుతోపాటు పరారయ్యాడు.



గాయపడిన హబీబ్

గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ఠాపన

జమ్మికుంట: మండలంలోని వావిలాల గ్రామంలో గ్రామ దేవతలైన భూలక్ష్మీ, మహాలక్ష్మీ, బొడ్రాయి దేవతల ప్రతిష్ఠాపనోత్సవాలకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు రూ.లక్ష విరాళం పాడి కౌశిక్‌రెడ్డి అందించారు. గ్రామస్తులు వారిని శాలువాతో సన్మానించి సన్మానించారు. అనంతరం గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు, వైస్‌చైర్మన్ దేశిని స్వప్నకోటి, జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్‌శ్యాం తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డికి మంత్రి గంగుల పరామర్శ...

హుజూరాబాద్: ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిని బుధవారం హుజూరాబాద్‌లోని ఆయన నివాసంలో మంత్రి గంగుల పరామర్శించి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు.



వేడుకలకు హాజరైన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

రైతులకు బేడీలు వేయడం దారుణం

జమ్మికుంట: భూములు పోతున్నాయనే ఆవేదనతో మంత్రి కాన్వాయ్‌ను అడ్డుకున్న ఘటనలో రైతులకు బేడీలు వేసిన ఘటనపై ప్రభుత్వ బాధ్యత వహించాలని మానవ హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ తిరపతయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా విడుదల చేసిన ప్రకటనలో గతంలో 2017లో ఖమ్మం మిర్చీ పంటకు మద్దతు కోసం ధర్నా చేసిన రైతులు, 2018లో భూసమస్యపై తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కర్షకులకు ఇదే విధంగా బేడీలు వేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల గౌరవ, ప్రతిష్ఠలను భంగపర్చిన పోలీసులపై చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు.